క్లుప్తంగా

నేడు గురుకుల ప్రవేశ పరీక్ష

బాన్సువాడ రూరల్: మండలంలోని కొయ్య గుట్ట, బోర్లం క్యాంపులో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలల్లో ఆదివారం వీజీసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ శోభారాణి, జయకుమారి సంయుక్త ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశం కోసం అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

మొక్కజొన్న తోటకు నిప్పు



బాన్సువాడ రూరల్: మండలంలోని హన్మాజీపేట్ శివారులో మొక్కజొన్న తోటలో శనివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నారాయణ అనే రైతు తన మొక్కజొన్న పంట నూర్పిడి పూర్తవడంతో వ్యర్థాలకు నిప్పు అంటించాడు. అదే సమయంలో ఈదురు గాలులు వీచడంతో మంటలు పంటకోత జరగని మొక్కజొన్న తోటలకు వ్యాపించాయి. దీంతో రైతులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను ఆర్పివేశారు. రూ.2.50 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు స్థానికులు తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కే అధికారం



తాడ్వాయి: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పీసీసీ ఉపాధ్యక్షుడు మదన్‌మోహన్ పేర్కొన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా శనివారం ఆయన మండలంలోని దేవాయిపల్లి గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆకిటి వెంకట్‌రాంరెడ్డి, జంగం రాజు, నారాయణరెడ్డి, మధుసూధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్ పథకం

నిజాంసాగర్: అనారోగ్యానికి గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న పేదలకు సీఎంఆర్‌ఎఫ్ పథకం అండగా నిలుస్తోందని ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు అన్నారు. శనివారం మండలంలోని మహమ్మద్‌నగర్ గ్రామానికి చెందిన రామాగౌడ్‌కు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సాదుల సత్యనారాయణ, సీడీసీ చైర్మన్ గంగారెడ్డి నాయకులు లింగాల రాంచెదర్, లక్ష్మారెడ్డి, లక్ష్మీనారాయణ, చెందర్‌రాథోడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి



తాడ్వాయి: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని సర్పంచ్ సంజీవులు తల్లిదండ్రులకు సూ చించారు. తాడ్వాయి హరిజనవాడలో ఉన్న ప్ర భుత్వ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి చిత్రపటానికి పూజలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నర్సిములు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యుడు వెంకట్‌రెడ్డి, హెచ్‌ఎం కవిత, వీడీసీ చైర్మన్ రాజు, ఎస్‌ఎంసీ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో అంబలి కేంద్రం



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో యువజన కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉద్యోగార్థులు చదువుకునే సమయంలో ఎండకు ఇబ్బందులు పడకుండా ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతోనే అంబలి కేంద్రాన్ని ప్రారంభించామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చందు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్, నాయకులు గంపప్రసాద్, ప్రవీణ్, శ్రీధర్, దేవరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

- జిల్లా వ్యాప్తంగా సామూహిక ప్రార్థనలు
- ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజాప్రతినిధులు



నిజాంసాగర్‌లో జెడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు..



పిట్లం ఈద్గా వద్ద ముస్లింలు..



షబ్బీర్ అలీకి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గంపకృష్ణ



పిట్లంలో జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ సింధే..



ఎల్లారెడ్డిలో ముస్లింలకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

సాక్షి, నెట్‌వర్క్: కఠోర ఉపవాస దీక్షలతో క్రమశిక్షణ, దానధర్మాలతో దాతృత్వం, సామూహిక ప్రార్థనలతో ధార్మిక చింతన, ఐకమత్యం.. రంజాన్ పండుగ మానవాళికి ఇచ్చే సందేశం అని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని అన్నారు. రంజాన్ పండుగ ముస్లింల జీవితాలలో వెలుగులు నింపాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. శనివారం ఆయన ఎల్లారెడ్డిలోని ఈద్గా వద్ద ముస్లింలకు శుభాకాంక్షలను తెలియజేశారు. జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ సింధే పిట్లంలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేసి అక్కడ బీఆర్‌ఎస్ నాయకుడు షేక్ కరీం ఇంట్లో ఏర్పాటు చేసిన విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నిజాంసాగర్ మండలం మహమ్మద్‌నగర్‌లో జెడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు హాజరయ్యారు. మాజీ మంత్రి షబ్బీర్ అలీకి కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎల్లారెడ్డిలో పీసీసీ కార్యదర్శి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు.



ఎల్లారెడ్డిలో పీసీసీ కార్యదర్శి సుభాష్‌రెడ్డి..



తాడ్వాయిలో రంజాన్ సందర్భంగా కలుసుకున్న ముస్లింలు



నాగిరెడ్డిపేటలో జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి..



భిక్కనూరు మండలం జంగంపల్లిలో..



దోమకొండలో..



నస్రుల్లాబాద్ మండలం మైలారంలో..



ఎల్లారెడ్డి ఈద్గా వద్ద..



గాంధారిలో ఈద్గా వద్ద ప్రార్థనలు..



భిక్కనూరులో షబ్బీర్ అలీతో కాంగ్రెస్ నాయకుడు ఇంద్రకరణ్‌రెడ్డి



రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజీబొద్దీన్, ప్రభుత్వ విప్ గోవర్ధన్



దేవునిపల్లి మదీనా ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



బాన్సువాడ: బోర్లం ఈద్గాలో..

అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రాధాన్యత

దోమకొండ: ప్రభుత్వ విప్, కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంద్ర మధుసూధన్‌రావ్ అన్నారు. శనివారం దోమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అన్ని ప్రాంతాల్లో బీటీరోడ్లు, సిమెంటు రోడ్లు, మిషన్ భగీరథ తాగునీరు అందించారన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ పన్యాల నాగరాజిరెడ్డి, మాజీ సర్పంచ్ ఐరేని నర్సయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచాల శేఖర్, రైతు బంధు మండల అధ్యక్షుడు నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దోమకొండలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నేతలు

షబ్బీర్ అలీ ఏమి చేశారో చెప్పాలి

మాచారెడ్డి: కాంగ్రెస్ హయాంలో మంత్రిగా షబ్బీర్ అలీ నియోజకవర్గ అభివృద్ధికి ఏమి చేశారో చెప్పాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బాల్‌చంద్ర ప్రశ్నించారు. శనివారం మాచారెడ్డిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ షబ్బీర్ అలీ చేస్తున్న వ్యాపారాల గురించి అందరికీ తెలుసు అన్నారు. ఎమ్మెల్యే గంపగోవర్ధన్ గురించి మాట్లాడే అర్హత షబ్బీర్ అలీకి లేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు హంజీ నాయక్, హెమ్లా నాయక్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో షెడ్ ఏర్పాటు అభినందనీయం

కామారెడ్డి టౌన్: ఉద్యోగార్థులను దృష్టిలో ఉంచుకొని గ్రంథాలయంలో తాత్కాలిక షెడ్ ఏర్పాటు చేయాలని అడిగిన వెంటనే స్పందించినందుకు కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను యువజన కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు శనివారం జిల్లా గ్రంథాలయ ఆవరణలో సన్మానించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చందు మాట్లాడుతూ గ్రంథాలయంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్, నాయకులు ప్రవీణ్, శ్రీధర్, దేవరాజు, సురేష్ పాల్గొన్నారు.



కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను సన్మానిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

గిట్టుబాటు ధర కోసమే కొనుగోలు కేంద్రాలు

పిట్లం: రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించేందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోందని ఎమ్మెల్యే హన్మంత్ సింధే పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శనివారం ఆయన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి, సహకార సంఘం చైర్మన్లు శపథంరెడ్డి, నారాయణరెడ్డి, సాయి రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట: మండలంలోని గోలింగాల, చీనూర్, వాడి, బంజర, లింగంపల్లికలాన్, వెంకంపల్లి గ్రామాల్లో సొసైటీ చైర్మన్ నర్సింలు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజ్‌దాస్, జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సిద్దయ్య, ఆయా గ్రామాల సర్పంచులు మురళీ, శుభాకర్‌రెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

గాంధారి: మండలంలోని ముదెల్లిలో ఏఎంసీ చైర్మన్ సత్యంరావు, ముదెల్లి విండో చైర్మన్ సాయిరాం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.

భిక్కనూరు: మండలంలోని కాచాపూర్‌లో ఎంపీపీ గాలిరెడ్డి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రతి రైతు నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కిష్టగౌడ్, మాజీ ఎంపీపీ తొగరి సుదర్శన్, సర్పంచ్ సులోచన, నాయకులు భూపాల్ రెడ్డి, సిద్ధగౌడ్,రాజగౌడ్, మురళి పాల్గొన్నారు.

లింగంపేట: మండలంలోని బోనాల్, కోమట్‌పల్లి, సురాయిపల్లి, లింగంపల్లి గ్రామాల్లో సింగిల్ విండో చైర్మన్ దేవేందర్‌రెడ్డి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. దళారులకు అమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు.



పిట్లంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హన్మంత్ సింధే



నాగిరెడ్డిపేట మండలం గోలిలింగాలలో..



గాంధారి మండలం ముదెల్లిలో..



భిక్కనూరు మండలం కాచాపూర్‌లో..

ఆధ్యాత్మికం

- బసవేశ్వర జయంతి



మద్నూర్: మద్నూర్, డోంగ్లీ మండలాల్లోని మదన్ హిప్పర్గా, మొగా, మద్నూర్, డోంగ్లీ తదితర గ్రామాల్లో శనివారం మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వీరశైవ లింగాయత్‌ల ఆరాధ్య దైవం బసవేశ్వరుడి జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే హన్మంత్‌సింధే పేర్కొన్నారు. డోంగ్లీలో ఎమ్మెల్యే హన్మంత్‌సింధే, మొగాలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బస్వాపూర్‌లో..



నిజాంసాగర్: మండలంలోని బస్వాపూర్ గ్రామంలో బసవ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. తొట్టెల కార్యక్రమానికి సర్పంచ్ రవిపటేల్, గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి పూజలు నిర్వహించారు.

బాన్సువాడ : బసవేశ్వర స్వామి జయంతి సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప ఆలయ కమ్యూనిటీ భవనంలో వీరశైవ లింగాయత్ కులస్తులు ప్రత్యేక పూజలు చేశారు. వీరశైవ లింగాయత్ జిల్లా అధ్యక్షుడు డిగంబర్ మాట్లాడుతూ బసవేశ్వరుడి బాటలోనే నడవాలని సూచించారు.

పనుల్లో నాణ్యత పాటించాలి



వంతెన పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మద్నూర్: మంజీర వాగుపై నిర్మిస్తున్న వంతెన పనుల్లో నాణ్యత పాటించాలని ఎమ్మెల్యే హన్మంత్‌సింధే కాంట్రాక్టర్‌కు సూచించారు. డోంగ్లీ మండలంలోని సిర్పూర్ గ్రామ శివారులో నిర్మిస్తున్న వంతెన పనులను శనివారం బీఆర్‌ఎస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మద్నూర్ నుంచి సిర్పూర్ మీదుగా పోతంగల్ వరకు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వంతెన పనులు పూర్తయితే మద్నూర్ నుంచి నిజామాబాద్‌కు తక్కువ సమయంలో చేరుకోవచ్చని ఆయన పేర్కొ న్నారు. గత ఏడాది ఇదే వాగుపై నిర్మించిన వంతెన మూడు నెలలకే వరదలకు కొట్టుకుపోయిన విషయం తెలిసిందే.

కార్యవర్గం

- ఓబీసీ మహిళా మోర్చా అధ్యక్షురాలి నియామకం



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి ఓబీసీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా విజయలక్ష్మిని నియమించారు. ఈ మేరకు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మురళి శనివారం ఆమెకు నియామక పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎస్‌ఎన్‌రెడ్డి, దేవేందర్, బాలకిషన్, బైండ్ల పోచయ్య, రాజేష్, సతీష్, వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.

- హనుమాన్ మాలధారణ కమిటీ..

బీబీపేట: మండల కేంద్రంలోని శ్రీ హనుమాన్ మాలాధారణ మండలి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వడ్ల చంద్రం, ఉపాధ్యక్షుడిగా గాండ్ల రమేష్, కార్యదర్శిగా వడ్నాల రాజు, కోశాధికారి బట్టుపల్లి రామాగౌడ్, జాయింట్ కోశాధికారి కుర్ల దేవరాజు, ప్రధాన సలహాదారుడు కొట్టి నవీన్, సలహాదారులుగా దేవునిపల్లి దేవరాజు, తిరుపతి, లింగం, కపిల్, భూమేష్ ఎన్నికయ్యారు.

- గౌడ సంఘం కార్యవర్గం..

బీబీపేట: మండలంలోని యాడారం గ్రామం గౌడ సంఘం అధ్యక్షుడిగా ముస్తాబాద్ సిద్దాగౌడ్, ఉపాధ్యక్షుడిగా ఎల్దాసరి కిష్టాగౌడ్, ప్రధాన కార్యదర్శిగా చీకోటి శ్రీనివాస్‌గౌడ్, సంయుక్త కార్యదర్శిగా రాజాగౌడ్, కోశాధికారిగా ముస్తాబాద్ వెంకట్‌గౌడ్ ఎన్నికయ్యారు. సభ్యులుగా అనిల్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, స్వామిగౌడ్, నరేందర్‌గౌడ్, చంద్రాగౌడ్, లింగంగౌడ్, బాల్‌రాజగౌడ్, కిష్టాగౌడ్, విఠల్‌గౌడ్, రాజాగౌడ్‌ను ఎన్నుకున్నారు.



బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవానికి తరలిరండి

లింగంపేట: ఎల్లారెడ్డిలో 25న నిర్వహించనున్న బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అట్టెం శ్రీనివాస్ కోరారు. శనివారం ఆయన మండలంలోని శెట్పల్లిసంగారెడ్డి, పర్మళ్ల, ఎక్కపల్లి, సజ్జన్‌పల్లి, శెట్పల్లి, అయ్యపల్లి తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడారు. 25న అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ జెండాలు ఎగురవేయాలని సూచించారు. కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు అనిల్‌రెడ్డి, పోచయ్య, ఆశయ్య, సింగిల్‌విండో చైర్మన్ సుకన్య, అశోక్‌రెడ్డి, విఠల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదకరమైన గుంత పూడ్చివేత



సాక్షి ఎఫెక్ట్..

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి, బాన్సువాడ ప్రధాన రహదారి పక్కన కొత్త హనుమాన్ ఆలయం సమీపంలో కేబుల్ వైర్ల కోసం తవ్వి వదిలేయడంతో ప్రమాదకరంగా ఉన్న గుంతను ఎస్సై గణేష్ స్పందించి పూడ్చి వేయించారు. ఈనెల 15న సాక్షి దినపత్రికలో 'ప్రమాదకరంగా రోడ్డు పక్కన గుంత' అనే శీర్షికన ప్రచురితమైన వార్తకు ఎస్సై గణేష్ స్పందించారు. కేబుల్ వైర్ల కోసం తవ్విన వారితో శనివారం గుంతను పూడ్చి వేయించారు. ఈ సందర్భంగా వాహనదారులు సాక్షి యాజమాన్యానికి, ఎస్సైకి కృతజ్ఞతలు తెలిపారు.